మూటల్లేవ్..!

☛ గ్రేటర్‌కు రిక్తహస్తం ☛ నిధులివ్వని నిర్మల బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:
కేంద్ర బడ్జెట్ గ్రేటర్‌వాసుల ఆశలను అడియాసలు చేసింది. కీలక ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు దక్కకపోవడం నిరాశ పరిచింది. నగరాభివృద్ధికి కేంద్రం తగిన విధంగా సహకరించాలని, కేంద్ర మంత్రివర్గంలో నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి. కిషన్‌రెడ్డి తనవంతుగా నగరానికి తగిన నిధులొచ్చేలా కృషి చేయాలని పలుసంద ర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి సైతం ప్రస్తావించడం తెలిసిందే. అయినప్పటికీ ఎలాంటి లాభం లేకుండా పోయింది. గ్రేటర్‌లో పెరు గుతున్న జనాభాకు అనుగుణంగా కేటాయింపులు జరపాలని ఆర్థిక సంఘానికి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. మెట్రో రైలు 76.4 కు రూ.24,269 కోట్లు , మూసి ప్రక్షాళనకు సంబంధించి రూ.14,100 కోట్లు మంజూరు చేయాలని కోరింది.అలాగే గోదావరిమూసీ అనుసంధాన ప్రాజెక్టుకు రూ.7,440 కోట్లు, సీవరేజీ నెట్‌వర్క్ అభివృద్ధికి సమీకృత మురుగు నీటి మాస్టర్ ప్లాన్ ను రూపొందించి రూ.17, 212.69 కోట్లు ఇవ్వాలని కోరింది. అలాగే జిహెచ్ఎంసి సైతం 10500కోట్లు ప్రతిపాదనలు పంపింది. అలాగే స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ, ఆర్‌ఆర్‌ఆర్ వంటివాటిని కేంద్రం నిధులు కేటాయిస్తుందేమోనని భావించినప్పటికి కేంద్రం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదు దీంతో కేంద్రం తీరుపై నగర వాసులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిధులకేటాయింపు లేనప్పటికీ టాక్స్ విషయంలో ఊరట ఉందని కొందరంటుంటే మరికొందరు తెలంగాణకు ఒక్కరూపాయికూడా కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.

బడ్జెట్‌లో టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు ప్రకటన శుభపరిణామం

-విద్యారత్న అవార్డు గ్రహిత, డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు

విద్యారత్న అవార్డు గ్రహిత, డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా, నైపూణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు కేటాయించడం శుభ పరిణామమని, కానీ తెలంగాణ రాష్ట్రానికి కొత్త విద్యా సంస్థల కేటాయింపు లేకపోవడం కొంత అసంతృప్తి కలిగించిందని విదా్యరత్న అవార్డు గ్రహిత, డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు అన్నారు. ఈ బడ్జెట్‌లో కేంద్రం విద్యార్థుల్లో సాంకేతిక, పరిశోధన రంగాల్లో అవగాహన పెంచే విధంగా దేశ వ్యాప్తంగా 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. నేటి యువతను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఎంతో ఉపయోగపడుతాయని అభిప్రాయపడడ్డారు. భారత్ నెట్ ప్రాజెక్టుతో దేశంలోని సెకండరీ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ తీసుకువస్తామని ప్రకటించడంతో విద్యార్థులు సాంకేతిక నైపూణ్యాలు పెంచుకునే అవకాశం ఉంటుందని, భారతీయ భాషా పుస్తక్ పథకం ఎంతమేర ప్రభావం చూపుతుందో వేచి చూడాలనా్నరు. పాఠ్య పుస్తకాలను అన్ని భాషల్లో డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకువస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కానీ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా ఒక్క ఐఐటి, ఐఐఎం, త్రిపుల్ ఐటి వంటి ఉన్నత విద్యా సంస్థల మంజూరు లేకపోవడం కొంత నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. తెలంగాణ యువత ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఐటిఐఆర్ ప్రాజెక్టు ప్రస్థావన ఈ బడ్జెట్‌లో సైతం లేకపోవడం ఇక్కడి యువతను అసంతృప్తికి గురి చేసిందని అనా్నరు.

విద్యకు ప్రాధాన్యం అంతంత మాత్రమే ...

తెలంగాణ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.గడ్డం మల్లేశం

విద్యకు ఆశించిన స్థాయిలో నిధులు ఎటాయించకపోవడం నిరాశకల్గించింది. కొత్త పన్ను విదానంలో ఉద్యోగులకు, ప్రజలకు రూ. 12 లక్షల వరకు మినిహాయింపు నివ్వడం మంచిదే అయినప్పటికి ఇందులో ట్విస్టులు పెట్టడం సరైంది కాదు.మొత్తంగా ఇతర రాష్ట్రాలతో పోల్చి తే మన రాష్ట్రానికి గుండు సున్నాగానే బడ్జెట్ ఉంది.

గత 7 బడ్జెట్ల కంటే ఈ 8వ బడ్జెట్ భిన్నమైంది

ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ చైర్మన్ డా.మోహన్ రావు

ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నివ్వడం మంచి పరిణామం. కిసాన్ క్రెడిట్‌పై రూ. 3 నుంచి 5లక్షల వరకు పెంచడం సరైన నిర్ణయం, ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్ బాండ్ సౌకర్యం కల్పించడం, జల్‌జీవన్ పథకాలకు నిధుల కెటాయింపును స్వాగతిస్తున్నాం. రూ. 12 లక్షల వరకు పన్నుకు మినహాయింపు ఉండనప్పటికి రూ. 4లక్షల ఆదాయం వరకు మాత్రమే పన్ను ఉండకపోవడం సరైన నిర్ణయం కాదు. చిన్న సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధికి చర్యలు అభినందనీయం.

మెడికల్ సీట్ల పెంపును స్వాగతిస్తున్నాం

ప్రొ. గాలి వినోద్‌కుమార్

రూ. 12 లక్షల వరకు పన్ను రాయితీని స్వాగతిస్తున్నాం. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత, విద్యకోసం టెక్నాలజీ పరంగా తీసుకున్న నిర్ణయం మంచిదే. మెడికల్ సీట్లును సంవత్సరానికి లక్ష పెరిగినట్లు అయితే బాగుండేది. ఫుడ్ టెక్నాలజీ రంగానికి మంచిప్రాధాన్యత నిచ్చారు. ఇది పేద, మధ్యతరగతి, రైతు బడ్జెట్ అయినప్పటికి బీహార్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు అధిక నిధులు కెటాయించడం మన రాష్ట్రానికి కెటాయింపుల్లో తగిన ప్రాధాన్యత నివ్వక పోవడం నిరాశకల్గించింది.

చిన్న అపార్ట్‌మెంట్‌లకు షాక్..

-20కిలోవాట్లలోడ్ దాటితే...ట్రాన్స్‌ఫార్మర్ తప్పనిసరి
-సొంత ఖర్చులతో పెట్టుకోవాలని విద్యుత్‌శాఖ నోటీసులు
-గతంతో బిల్డర్లనుంచి కొన్నవారికి తప్పని తిప్పలు
-గ్రేటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు లేని అపార్ట్‌మెంట్‌లు పదివేలకుపైనే

హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:
హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురంలో 16 ఏళ్ల క్రితం 8 ఫ్లాట్లతో ఓ చిన్న అపార్టుమెంటును నిర్మించిన బిల్డర్ వాటిని అమ్మేసి వెళ్లిపోయారు. అప్పట్లో ఈ ఫ్లాట్లకు విడివిడిగాను లిఫ్ట్, ఇతర కామన్ అవసరాలకు కలిపి మొత్తం 9 కరెంటు కనెక్షన్లిచ్చారు. ఇప్పుడు వీటి ద్వారా లోడు 20 కిలోవాట్లకు మించి పెరిగినట్లు చెబుతూ ఫ్లాట్ల ఓనర్లు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ సిబ్బంది నోటీసు ఇచ్చారు. దీన్ని పెట్టుకోవాలంటే రూ.3 లక్షలకు పైగా ఖర్చువుతుంది. అంత భారం 8 ఫ్లాట్ల యజమానులపై పడుతుంది. రాష్ట్రంలో కరెంటు సరఫరాలో సాంకేతిక సమస్యలతో అంతరాయం కలగకుండా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నాయి. ప్రతి ఎలక్ట్రికల్ పోల్, ట్రాన్స్‌ఫార్మర్‌ను జీపీఎస్‌తో అనుసంధా నం చేసి వాటిపై ఎంతలోడు ఉందనే వివరాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ డిస్కం పరిధిలో తొలుత గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని ఏ ప్రాంతంలో ఎంత కరెంటు లోడు ఉందనే వివరాలను సిబ్బంది పక్కాగా నమోదు చేస్తున్నారు.

20 కిలోవాట్లు మించితే..జాగ్రత్తలు ఎన్ని తీసుకున్నప్పటికీ కొన్నిచోట్ల ట్రిప్ అయి కరెంటు సరఫరా నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఎన్ని కనెక్షన్లున్నాయి? వాటి లోడు తదితర వివరాలను నమోదు చేస్తున్నారు. ఇంతవరకు జీహెచ్ఎంసీ పరిధిలోనే దాదాపు 10 వేల అపార్టుమెంట్లు, భవనాల్లో కరెంటు లోడు 20 కిలోవాట్లకు మించి ఉన్నా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకోనట్లుగా గుర్తించారు. దీనిపై చర్యలు చేపట్టిన డిస్కం సంబంధిత వ్యక్తుల నోటీసులు జారీ చేస్తోంది.

వారంతా సొంతంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలంటే దాదాపు రూ.300 కోట్లకు పైగా ఖర్చవుతుంది. ఒక ఇంట్లో నాలుగైదు పోర్షన్లున్నా లేదా చిన్న అపార్టుమెంట్‌లోనైనా వాటికుండే కనెక్షన్లు 20 కిలోవాట్లకు మించి లోడు ఉంటే తప్పనిసరిగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుంది. పలుచోట్ల ఇలా ఏర్పాటు చేయకపోవడంతో ఆలోడు దాని సమీపంలోని ప్రజా ట్రాన్స్‌ఫార్మర్లపై పడటంతో తరచూ ట్రిప్ అవడం లేదా కాలిపోవడంతో సరఫరా నిలిచిపోతోంది.

లోడ్ ఎందుకు పెరుగుతోంది..

బిల్డర్లు తగిన అనుమతులు లేకుండా, తక్కువ స్థలంలో 5, ఆపై ఫ్లాట్లతో గ్రూప్‌హౌస్ పేరుతో కట్టే చిన్న అపార్టుమెంట్లకు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయడం లేదు. సాధారణంగా ఒక చిన్న ఇంటికి 3,5 కిలోవాట్ల లోడు కరెంటు కనెక్షన్ ఇస్తారు. ఇంట్లో ఏసీలు, ఇతర ఉపకరణాల వాడకం పెరగడంతో ఈ లోడు అధికమవుతుంది. ఇలాంటి సందర్భాల్లో అదనంగా లోడు పెంచాలని విద్యుత్ కార్యాలయంలో ఇంటి యజమాని దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

చాలామంది ఇలా చేయకుండానే కరెంటును విచ్చలవిడిగా వాడటం వల్ల లోడు పెరిగి తరచూ ఆ ప్రాంతంలో ట్రిప్పవుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిలై సరఫరా నిలిచిపోతోంది. వీటితో కరెంటు కోతలు విధిస్తున్నారనే విమర్శలు వస్తున్నందున ప్రభుత్వం సీరియస్ అవుతోంది. ఈ నేపథ్యంలో డిస్కంలు 20కిలోవాట్లు మించి సామర్థం ఉన్న భవనాలకు నోటీసులు జారీచేస్తున్నట్లు విద్యుత్ సిబ్బంది చెబుతున్నారు.

సిబ్బంది అక్రమాలతో సామాన్యులకు ఇబ్బంది..

రూల్స్ ప్రకారం 20 కిలోవాట్లు దాటితే తప్పనిసరిగా ఏ భవనం ఆవరణలోనైనా అది నిర్మాణంలో ఉన్నప్పుడే ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి. ఆ తర్వాతే ఆ భవనానికి కరెంటు కనెక్షన్ ఇవ్వాలి. కానీ కొందరు బిల్డర్లు స్థానిక విద్యుత్ సిబ్బందికి లంచాలు సమర్పించి ట్రాన్స్‌ఫార్మర్లకు వెచ్చించాల్సిన సొమ్మును మిగుల్చుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో అక్కడ ఫ్లాట్లు కొని నివాసం ఏర్పాటు చేసుకున్న వారిపై ఇప్పుడు ఆర్థికభారం పడుతోంది.అపార్టుమెంటు నిర్మించినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ లేకుండా కనెక్షన్లు ఎలా ఇచ్చారని విద్యుత్ సిబ్బందిని వారు ప్రశ్నిస్తున్నారు. బిల్డర్లు, సిబ్బంది కుమ్మక్కై పాల్పడిన అక్రమాలకు తమపై ఆర్థికభారం ఎలా మోపుతారని ప్రశ్నిస్తున్నారు. డిస్కం ఖర్చుతోనే పాత భవనాలు, చిన్న అపార్టుమెంట్లలో ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

-డిసి రవి కుమార్ -అక్రమనిర్మాణాలు కూల్చివేత

అత్తాపూర్ ఫిబ్రవరి1,ప్రభాతవార్త : రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ హెచ్చరించారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని దుర్గానగర్ జంక్షన్ నుండి బండ్లగూడ లిమిట్స్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు.దాదాపు 160 షెడ్లు ,బంక్‌లును జెసిబితో కూల్చివేశారు.ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ...రోడ్డు ఆక్రమణలు చేయవద్దని దుకాణదారులకు అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. కొంత మంది దుకాణదారులు రోడ్డు,ఫుట్‌పాత్ ఆక్రమణదారుల నుండి అద్దె వసూల్ చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఫుట్‌పాత్ అనేది పాదచారులు నడవడానికి ఏర్పాటు చేసినవని దుకాణదారులు జిహెచ్ఎంసి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇతర రోడ్డు వీధి ఆక్రమణలను త్వరలో తొలగిస్తామని దుకాణదారులు స్వచ్ఛందంగా వాటిని తొలగించాలని సూచించారు.

హైదరాబాద్ వార్త

ప్రకృతి అందాలకు నిలయం కలర్స్ థీమ్ పార్కులు

-మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



మల్లాపూర్ డివిజన్‌లో థీమ్ పార్కును ప్రారంభిస్తున్న నగర మేయర్ గద్వాల్ విజయ్‌లక్ష్మి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్ పన్నాల

నాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి అందాలకు నిలయం గా కలర్స్ థీమ్ పార్క్ లు నిలుస్తాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్, కాప్రా సర్కిల్1, 5 వ వార్డ్ లో రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ. 2.94 కోట్లతో ఏర్పాటు చేసిన కలర్స్ థీమ్ పార్క్‌ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించి, కలర్స్ థీమ్ పార్క్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఈ పార్క్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్, ప్లే కోర్ట్, సెల్ఫీ వాల్స్, పిల్లల ఆట స్థలం వంటి సౌకర్యాలు అందరికీ మరింత ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. పార్క్‌లో గల 107 రకాల వివిధ రంగుల మొక్కలు, ప్రకృతితో మనసుకు చక్కటి ప్రశాంతతను అందిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి ప్రాజెక్టులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మల్లాపూర్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీరిందని, మంచి పార్క్‌ను జీహెచ్ఎంసీ అందజేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్క్ కేవలం పిల్లల కొరకు కాకుండా పెద్దలకు, యువతకు కూడా వినోదం, ఆరోగ్య సాధన గా ఉపయోగపడుతుందన్నారు. ప్రత్యేకంగా యోగా షెడ్, స్కేటింగ్ రింగ్ వంటి సౌకర్యాలు కల్పించడం ఇక్కడి ప్రజల శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రోజు ఈ ప్రాజెక్టును ప్రారంభించుకోవడం ఒక గొప్ప మైలురాయన్నారు. కలర్స్ థీమ్ పార్క్ పేరుకు తగ్గట్టుగానే ప్రకృతి అందాలతో కళకళలాడుతుందని, ఇక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ వాల్స్, జలపాతం వంటి ఆకర్షణలు ఈ ప్రాంతం పేరు అంతటా వినిపించేలా చేస్తాయన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆట స్థలం, యువతకు క్రీడా ఆవకాశాలు, పెద్దలకు యోగా షెడ్ అందుబాటులో ఉండటం ఒక సమగ్ర ఆహ్లాద కేంద్రంగా ఈ పార్క్ నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభు దాస్, ఎస్.ఇ, యు.బి.డి అధికారులు, డిప్యూటీ కమిషనర్, ఈ ఈ లు, ఏ.ఎం.హెచ్.ఓ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున గంజాయి, మత్తు పదార్థాలు స్వాధీనం

- 9.636 కేజీల గంజాయి స్వాధీనం
న-410 గ్రాముల ఆయిల్..రూ.88490 నగదు స్వాధీనం

పంజగుట్ట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:
ఎస్‌టిఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్,డిటిఎఫ్ ఎక్సయిజ్ పోలీసులు కలిపి ఐదు కేసుల్లో 9.636 కేజీల గంజాయిని,410 గ్రాముల ఆషిష్ ఆయిల్‌ను, 88490రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.బోరబండ ప్రాంతంలో ఎక్సయిజ్ ఎస్‌టిఎఫ్ పోలీసులు1019 కేజీల గంజాయిని పట్టుకున్నారు. మల్కాజ్‌గిరి, ఘట్కేసర్‌లో 1,777కేజీల గంజాయిని వారాసిగూడలో 1400 కేఉజీల గంజాయిని,సంగారెడ్డిలో 5,440 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు.సరూర్‌నగర్ మన్సూర్‌బాద్ ప్రాంతంలో 410 గ్రాముల ఆషిష్ ఆయిల్ మత్తు పీల్చే బొంగును 88,490 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సయిజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ కమలహాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కారు ఢీకొని బాలుడు మృతి

ఉప్పల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : అతివేగంగా వచ్చిన కారు ఢీకొని ఒక బాలుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దగూడూరు మండల, గుండెంగా తేజావత్ రాంసింగ్ తాండాకు చెందిన వాంకుడోతు అశోక్, అనుషా దంపతులు బతుకుదెరువు కోసం సిపిఆర్ఐ వద్ద వద్ద నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అయితే శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో అతివేగంగా వచ్చిన కారు గుడిసెలోకి దూసుకెళ్లింది. దీంతో గుడిసెలో నిద్రిస్తున్న వాచ్‌మెన్ కుమారుడు అక్షీత్ (4) తీవ్రగాయాలకు గురైయ్యాడు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి గాంధీకి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.

డబ్బులు చెల్లించలేదని మహిళ ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
తనవంటిపై నగలు తాకట్టుపెట్టి తెచ్చిన డబ్బులు తీసుకున్న ఒవ్యక్తి వాటిని తిరిగి అడిగితే దూషించడంతో ఈప్రమనోవేదనకు గురైన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పరిధిలోని టిఎస్ఐఐసి కాలనీ గాయత్రి ఆపార్ట్‌మెంట్స్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథకం ప్రకారం గాయత్రి అపార్ట్‌మెంట్‌కు చెందిన లావణ్య తనభర్త చలిమేటిచందుతో గత పదహారు సంవత్సరాలుగా నివాసముటుంది. అదేకాలనీకి చెందిన శివరాంకు వడ్డీపైఆశతోతనవంటిపై ఉన్ననగలను తాకట్టుపెట్టి శివరాంకు ఏడు లక్షల రూపాయలు ఇచ్చింది. వాటిని తిరిగి ఇవ్వాల్సిందని ఆడగగా అందుకు శివరాం నిరాకరించాడు. ఈవిషయం లావణ్య తనభర్తతో తెలిసింది. లావణ్యభర్త చలిమేటి చంద్రతో తెలిపింది. ఇద్దరుకిలిసి శివరాంను నిలదీయగా శివరాం బార్యాభర్తలపై దుర్భాశాలాడాడు. దీనితో టైలర్ షాపు నుండి లావణ్య తన ఇంటికివెళ్లి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని దీనికి తనవద్ద డబ్బులుతీసుకుని ఇవ్వకపోగా తిరిగి తనను దూషించిన శివరాం కారణమని వాగ్మూళం రాత్రి ఆమె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. లావణ్యభర్త చందు ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈమేరకు జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్ కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

ఆర్టీసి బస్సులో గుండెపోటుతో వృద్ధ రైతు మృతి

నార్సింగి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
నడుస్తున్న ఆర్టీసి బస్సులో గుండెపోటు వచ్చి ఓ వృద్ధ రైతు మరణించాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామానికి చెందిన శెట్టి బాలరాజు రైతు. ఇతడు పనిమీద శనివారం హైదరాబాద్‌కు వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి మెహిదీపట్నంలో శంకర్‌పల్లికి వెళ్లే ఆర్టీసి బస్సులో ఎక్కాడు. నార్సింగి ప్రాంతానికి వస్తుండగా ఆర్టీసి బస్సులో కూర్చున్న వృద్ధుడు బాలరాజు గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి ప్రయాణీకులంతా కలిసి అతడిని సీటులో పడుకోబెట్టి సపర్యలు చేశారు. కానీ అతడి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. చివరికి మృతి చెందాడని నిర్ధారించారు.

పోలీస్ స్టేషన్లను సందర్శించిన కమిషనర్

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ శనివారం ఎల్.బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ కార్యాలయాలను మరియు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా మరియు ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు.ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను, మరియు అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. ఇతర దేశాల నుండి వచ్చిన శరణార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం భారీగా హైదరాబాద్ నగరానికి వస్తున్న వివిధ కార్మికులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ రోజు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ గారు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

ఫిల్లింగ్ టైమ్ తగ్గితే మెరుగైన సేవలు

-జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : ఫిల్లింగ్ టైమ్ తగ్గితే మెరుగైన సేవలు జలమండలి ఎండి అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలోని ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎండి అశోక్ రెడ్డి సందర్శించారు. గత కొన్ని రోజులుగా ట్యాంకర్ బుకింగ్స్ పెరగడంతో, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ మీద జలమండలి దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఎండి ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. మొదటగా ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ట్యాంకర్ ఫిల్లింగ్, టోకెన్ జనరేషన్ వివరాలు తనిఖీ చేశారు. ఇక్కడ ప్రస్తుతం ఉన్న 3 ఫిల్లింగ్ స్టేషన్లతో మరో 3 ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డిమాండ్‌ను బట్టి ట్యాంకర్ల సంఖ్యను సైతం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ గతేడాది లాగే భూగర్భ జలాలు అడుగంటడంతో ట్యాంకర్ పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి సిద్

లక్ష డప్పులు,వేల గొంతుకల ప్రదర్శనను విజయవంతం చేద్దాం

నిజాంపేట్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఫిబ్రవరి 7వ తేదిన జరిగే లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయాలని దళిత ఐక్య వేదిక సంఘం అధ్యక్షులు మేకల నగేష్ అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తామని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని, శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయినగర్ బస్ స్టాప్ వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ సంజీవ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదిన మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధి మేడ సంజీవ్, ఎం.జే.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్కర్ల లాలయ్య, మేడ రామ నరసింహ, జలగం చంద్రయ్య, ఉప్పలయ్య, ఎన్. ఎం. సీ బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలకు వజ్రా ప్రత్యేకత

కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహక సంస్థ సభ్యులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగి ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభావవంతమైన కార్పొరేట్ అనుభవాలను రూపొందించడంలో దిట్ట వజ్రా ఈవెంట్స్ సంస్థ అని పేర్కొన్నారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమంలో సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను, ఆవిష్కరణలో నిబద్ధత, శ్రేష్టత, కార్యాచరణ రూపొందిందంలో విశేష ప్రతిభను కనబర్చడం జరిగిందన్నారు.

నగర సిపి నుంచి ఎస్ఐ మౌనికకు ప్రశంసాపత్రం

నగర పోలీసుకమిషనర్ సివి.ఆనంద్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ మౌనిక

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మౌనిక నగర పోలీసు కమిషనర్ సివి.ఆనంద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు తన సెక్టార్‌లో శాంతిభద్రతలకు ప్రాధాన్యతను నేరాలను అదుపు చేయడంలో విశేషంగా ప్రతిభ కనబర్చినందుకు ఆమెకు రివార్డును కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ కమిషనర్ నుంచి ప్రశంసాపత్రాన్ని తీసుకోవడం ఆనందంగా ఉందని, మరింత ఉత్సాహంతో పనిచేస్తూ ముందుకు సాగుతానని మౌనిక అన్నారు.

సేవాలాల్ జయంతికి సెలవు దినంగా ప్రకటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌నాయక్

సైఫాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సేనా తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలాంటి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని కమిటీ హెచ్చరించింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కిరణ్‌నాయక్, ఉపాధ్యక్షుడు రాజునాయక్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సంజీవ్‌నాయక్, దీపికానాయక్ మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటించిందని, కాగా ఈ ఏడాది సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు, ప్రజా ప్రతినిధులకు తదతర అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. గురునానక్ జయంతి, మహావీర్ జయంతి, బసవ జయంతి, అంబేద్కర్ జయంతి, బక్రిద్, క్రిస్టమస్ తదితర పండుగలు, మహా ప్రముఖుల జయంతిలకు సెలవులు ఇస్తున్న నేపథ్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతికి కూడా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే తగినన్ని నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

కార్మిక శాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించా

-అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్

కర్ణాటక రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్‌తో సమావేశమైన తెలంగాణ కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాల గురించి ఇటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్రాల కార్మిక మంత్రులు, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శుల సమావేశంలో ప్రస్తావించడం జరిగిందని, ఆ శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ శనివారం తన ఛాంబర్‌లో 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్రాల కార్మిక మంత్రులు, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపక్షాన ప్రతినిధిగా పాలొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కార్మిక శాఖ మన్‌సుక్ మాండవియాతో పాటు కేంద్ర కార్మిక శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రభుత్వపెద్దలు పాల్గొన్నారు. ఇదే సమయంలో కర్ణాటక రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి సమావేశానికి హాజరైన వారికి తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ తరఫున అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రస్తావించడం జరిగిందన్నారు.

అంబరాన్నంటిన డామ్నిక్స్ అద్వితీయ భారత్ సంబరాలు

నాంపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలితకళాతోరణంలో శనివారం సాయంత్రం అద్వితీయ భారత్ (ఒక దేశం-చాలా కథలు) శీర్షికన డామ్నిక్స్ సంస్థల చిన్నారుల విభిన్న అంశాల ప్రదర్శనలు, సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా సమస్త జీవుల మనుగడకు మూలాధారమైన ప్రకృతిని కాపాడాలంటూ చేసిన నృత్యం; భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చాటే పండుగల గొప్పదనాన్ని వివరిస్తూ ప్రదర్శించిన నాటిక, తెలంగాణ వైభవానికి నిదర్శనమైన కాకతీయ కళావైభవం; సంగీతంతో యావత్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఎ.ఆర్.రెహమాన్ ప్రతిభకు మచ్చుతునకలైన కొన్ని పాటలతోపాటు పురాణ ఇతిహాసాలపైన అవగాహన కల్పిస్తూ రామాయణ గాథ, నవరసాలను ఒలికిస్తూ అద్భుత హావభావాల నృత్యవిన్యాసాలు, దేశరక్షణకు ప్రాణాలను అర్పించిన సందీప్ ఉన్నికృష్ణన్‌కు నృత్యనివాళి ఆద్యంతం అలరించి అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జి.సి.కవిత డామ్నిక్స్

చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనల్లోని దృశ్యాలు

విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.అంకితారెడ్డి విద్యార్థులకు అన్నిసౌకర్యాలతో అందిస్తున్న నాణ్యమైన విద్యతోపాటు కళలు, క్రీడలు తదితర చిన్నారుల ఆసక్తిమేరకు ఉత్తములు తీర్చిదిద్దుతున్నందుకు ఎంతగానో అభినందిస్తూ చిన్నారులకు శుభాశీస్సులందజేశారు. ఈ సంబరాల్లో కరస్పాండెంట్, కోఆర్డినేటర్, మూడుశాఖల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అద్వితీయ్ భారత్‌ను విజయవంతం చేశారు.

స్టాటస్‌తో వీడిన మర్డర్ మిస్టరీ.. ఆవహేళన భరించలేక ఆటో కార్మికుడి హత్య

-మెదక్‌లో హత్య -బాలానగర్‌లో మృతదేహం పడేసి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మందుతాగే ముందు స్నేహితులతో కలిసి తీసిన సెల్ఫీ ఓహత్య మిస్టరీని ఛేధించింది. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాలానగర్ పరిధి ఫతేనగర్ శివశంకర్ కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ కృష్ణాగౌడ్ అలియాస్‌కిట్టు(40) సాటి ఆటో డ్రైవర్లను తరచుగా తాగి కించపరుస్తూ హేళన చేసేవాడు. దీనితో కృష్ణాగౌడ్‌తో విసిగిపోయిన మిగిలిన ఆటోడ్రైవర్లు ఆకుల కృష్ణాముదిరాజ్(42)మదరబోయిన రవి(39), గుర్రం నగేశ్(39), గాంధీనగర్‌కు చెందిన గంబు శంకర్‌గౌడ్(44) లు కలిసి పథకం ప్రకారం కిష్టాగౌడ్ ఆలియాస్ కిట్టుకు చెప్పి ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారి దర్శనానికి తీసుకుపోయారు. ఇదేసయంలో ఆటో చెడిన పోయిన విషయం రాగానే కృష్ణాగౌడ్ వీరిని హేళన చేయడంతో వీరు పథకం ప్రకారం కృష్ణాగౌడ్‌పై దాడీకి పాల్పడి విచక్షణ రహితంగా కొడుతూ ఫతేనగర్‌కు తీసుకువచ్చారు. తీవ్రగాయాలకు గురైన కృష్ణాగౌడ్ అంతకుముందే ఏడుపాయల దేవాలయం వద్ద తాము తాగేఫోటోను తీసి వాట్సప్‌లో చేర్చాడు. అయితే ఇదితెలియని మిగిలిన ఆటోడ్రైవర్లు కృష్ణ గౌడ్‌కు బాలానగర్ ఖేతాన్‌ఫ్యాన్స్ కంపెనీవద్ద పడేసి చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత ఎక్కడివారక్కడకి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులకు, బాలానగర్ లా ఆండ్‌ఆర్డర్ పోలీసులకు చనిపోయిన కృష్ణాగౌడ్ ఫోన్‌లో వాట్సప్ తనిఖీచేయగా ఏడుపాయల వనదుర్గాదేవి దేవాలయం వద్ద మందు తాగుతూ దిగిన ఫోటో స్టేటస్‌లో చూసి దానిఅధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా వాస్తవాలు బయటపడ్డాయి. ఈమేరకు శనివారం హత్య వివరాలను బాలానగర్ డిప్యుటీపోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్, ఎస్ఓటి డిసిపి శ్రీనివాస్, ఎస్ఓటి ఆడిషనల్ డిసిపి విశ్వప్రసాద్, బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు, బాలానగర్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మరాజు, డిటెక్ట్యూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి,నాగిరెడ్డి, ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఎస్ఓటి సబ్‌ఇన్‌స్పెక్టర్ గౌతమ్, సి.హెచ్.రామ్‌నారాయణ, హాజీమియ, ఆంజనేయులు, నర్సింహులు, కానిస్టేబుల్ ఆధికారులు ఆనంద్‌కుమార్ గౌడ్, హరి, సి.హెచ్. కృష్ణయ్య, అశోక్, ఇలియాస్, వెంకటేశ్, యాదప్పలుపాల్గొన్నారు. హత్యకేసును సకాలంలో ఛేదించిన పోలీసు అధకారులు, సిబ్బందిని డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రతిఒక్క అధికారి ఫేజ్‌బుక్ స్టాటస్‌ను పెట్టుకుంటే నేరాలు ఇట్టే పరిష్కరించేవీలుంటదని బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ చమత్కరించారు.

ప్రభుత్వ పథకాల సర్వే పై అధికారులతో కార్పొరేటర్ ఇంటింటి పర్యటన

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పథకాల అమలు వాటి సర్వే పై గాంధీ నగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తీ లో శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సర్వే నిర్వహిస్తున్న బిల్ కలెక్టర్ విజయ్ కుమార్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్, బీజేపీ నేతలతో కలిసి బస్తీల్లో పర్యటించారు. ఆరు పథకాల అమలులో అవకతవకలు వున్నాయని, డివిజన్ లో చాలా మంది పేద ప్రజల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు పథకాల సర్వే లో లబ్ధి పొందని ప్రజలు ప్రభుత్వం పై ఆగ్రహంగా వున్నారని, తమకు న్యాయం చేయాలని కార్పొరేటర్ గారికి తమ భాధను వెళ్ళబోసుకున్నారని కార్పొరేటర్ గారు తెలిపారు. ప్రజతో తాను మాట్లాడుతూ మరో సారి పెద ప్రజల పెర్ల నమోదు చేసుకునే అవకాశం కల్పించేందుకు అధికారులకు సూచించామని, త్వరలో అధికారులు వచ్చి అందరి పేర్లను నమోదు చేసుంటారని,పేదల కొరకు ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల అమలుకు గాంధీనగర్ డివిజన్ లోని ..ప్రతి పెద కుటుంభం లబ్ధి పొందేలా కచ్చితంగా ప్రత్యేక దృష్టి వహిస్తమని ప్రజలకు కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు... సర్వే లో ఏవైనా సమస్యలు వుంటే తమ కార్పొరేటర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కార్పొరేటర్ గారు కోరారు. పర్యటనలో ..బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ ,బీజేపీ ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, సురేష్, నాయకులు ఆనంద్ రావు, అరుణ్ కుమార్, ప్రశాంత్ మరియు అరుంధతి నగర్ బస్తి నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల సర్వే పై వివరాలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

సమస్యల పరిష్కారినికే బస్తీలలో పాదయాత్ర

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పకిప్పుడు ఆయా బస్తీల కాలనీలలో పాదయాత్రలు చేసి సమస్యలు పరిస్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలో స్మశాన వాటికలను స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, వివిధశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పర్వత్ నగర్‌లోని హిందూ స్మశానవాటిక, ముస్లిం స్మశానవాటిక, రామారావునగర్‌లోని హిందూ స్మశానవాటిక, ముస్లిం స్మశానవాటిక, పండిట్‌నెహ్రూనగర్‌లోని ముస్లిం స్మశానవాటిక, రాజీవ్‌గాంధీనగర్‌లోని ముస్లిం స్మశానవాటిక, క్రిస్టియన్ స్మశానవాటిక, యూసుఫ్‌నగర్‌లోని హిందూ స్మశానవాటికలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మశానవాటికల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని వీధి దీపాలు వెలగటం లేదని అధికారులు ప్రత్యేక దృష్టిసారించి స్మశానవాటికల్లో నీటి సదుపాయం కోసం బోరు వెల్స్ వేయించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నీటి సమస్య అధికంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా జలమండలి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కరెంటు, మంచినీరు నిరంతరం సరఫరా ఉండేదని గతంలో ఉచిత మంచినీటి కెనెక్షన్లు అందిస్తే ప్రస్తుం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అందుకు ఆయన జలమండలి అధికారులను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, ఏఈ రంజిత్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య, కోఆరినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, పర్వతనగర్ అధ్యక్షులు జాహేద్ షరీఫ్, బ్రహ్మ, టీఆర్ఎస్ రాజు, జ్ఞానేశ్వర్, సంజీవరెడ్డి, వివేకానంద్‌నగర్ అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రామారావ్‌నగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

నిరంతర నూతనత్వం నా అన్వేషణ : కవి ఏటుకూరి ప్రసాద్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : సాహిత్య సృజనలో, పరిశోధనలో, బోధనలో నిరంతరం నూతనత్వం కోసం అన్వేషించడమే 8 దశాబ్దాలుగా నా వాఙ్మయ కృషికి ప్రేరణన్న సుప్రిద్ధ విమర్శకుడు, పరిశోధకుడు, కవి ఏటుకూరి ప్రసాద్ సాహిత్య ప్రయోజనం సమసమాజ నిర్మాణమన్నది నా లక్ష్యమంటూ తన జీవిత సాహిత్య విశేషాలను శనివారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో విమర్శకుడి (ఏటుకూరి ప్రసాద్)తో ఒక సాయంత్రం కార్యక్రమంలో అన్నారు. బాల్యంలో భక్తిగీతాలు పాడుతూ ప్రభాతభేరి కార్యక్రమాల్లో పాల్గొన్నతాను క్రమంగా పీడిత ప్రజల విముక్తికోసం పాటలు రాయడానికి నా కుటుంబ నేపథ్యం, అధ్యయనం చేసిన గ్రంథాలు, నా సహచర మిత్రులు, విద్యార్థి సమాఖ్య ఉద్యమాలు కారణమన్నారు. 15ఏళ్ల ప్రాయంలో రచనా వ్యాసాంగాలు ప్రారంభించి 1953లో ఆంధ్ర శాసనసభ్యులు, 1956లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు గ్రంథాలు రచించినట్లు తెలిపారు. యువజన, అభ్యుదయ, వీచిక పత్రికలకు సంపాదకుడిగా పనిచేశానని చెప్పారు. తన అయిదారు గీతికా సంపుటాలు వెలువడ్డాయని, ఈ పాటల సమగ్ర సంపుటి జనం నుండి జనంలోకి పేరుతో వెలువడి హిందీలోకి అనువదింపబడిదని చెప్పారు. తాపి ధర్మారావు జీవితం-సాహిత్యమనే అంశంపై ఓయులో పిహెచ్‌డి పరిశోధనచేసి డాక్టరేట్ పట్టా పొందానన్నారు. పోయట్రీ వర్క్‌షాప్ పేరుతో శతాధిక కవుల చేతిరాతల కవితల సంకలనాన్ని రూపొందించినట్లు చెప్పారు. ప్రజా ఉద్యమాలకు అవసరమైన పాటలు, సాహిత్య ప్రయోజనం కోసం వందకుపైగా విమర్శ వ్యాసాలు రాసినప్పటికీ అరసం నా చిరునామా, మార్క్సిజం నా ఊపిరి అని ఏటుకూరి ప్రసాద్ స్పష్టం చేశారు. ముందుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, కేంద్రసాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ఎన్వీ సత్యనారాయణ డా. ఏటుకూరి ప్రసాద్‌ను సభకు పరిచయం చేస్తూ కవి, విమర్శకుడడు, జర్నలిస్టు, పత్రికా సంపాదకుడు, వక్త, ఉత్తమ అధ్యాపకుడుగా ఏటుకూరి బహుముఖీన కృషిని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు నికిలేశ్వర్, డా. నందిని సిధారెడ్డి, మధుకార్, బి.ఎస్.మోహన్‌రెడ్డి, ఎం.నారాయణరావు, బి.వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న 89ఏళ్ల సుప్రసిద్ధ కవి పరిశోధకుడు విమర్శకుడు ఏటుకూరి ప్రసాద్

రమాప్రభ బృందంచే త్యాగరాయస్వామి పంచరత్న కీర్తనలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: అద్భుతమైన మహిళా సంగీత విద్వాంసురాలు డాక్టర్ యర్రమిల్లి రమాప్రభ అని దూరదర్శన్ కేంద్రం పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూదన్ రావు అన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణ కుమారి, ఎం.వి.సుబ్బలక్షి మ్మ ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత విద్వాంసురాలు, దుర్గాబాయి దేశముఖ్, ఆంధ్ర మహిళా సభ కాలేజీ అఫ్ ఫైన్ ఆర్ట్స్ ఛైర్పర్సన్ డాక్టర్ వై.రమాప్రభ బృందంచే త్యాగరాయస్వామి పంచరత్న కీర్తనల గోష్ఠి గానం కార్యక్రమం జరిగింది. భీమన్న సాహితి నిధి అధినేత్రి, ప్రముఖ గాయని హైమావతి భీమన్న అధ్యక్షతన జరిగిన సభలో వై.రమాప్రభను సత్కరించిన అనంతరం మధుసూదన్‌రావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ఉన్న సమయంలో ముఖ్యఅతిథిగా ఈ సంస్థ కార్యక్రమానికి హాజరై ఎం.వి. రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఇరువురు తెలుగింటి ఆడపడుచులుగా పేర్కొనడం విశేషమన్నారు. నిస్వార్థంగా, అంకితభావంతో తెలుగు సాహిత్యానికి సేవలంది స్తున్నారన్నారు. శాస్త్రీయ సంగీతంలో విశేషంగా ప్రతిభ కనబర్చిన సంగీత విద్వాంసురాలు, సంగీత శ్రామికురాలు రమాప్రభ అని అన్నారు. అన్నమాచార్య సంకీర్తనలు సాహిత్య ప్రధానం కాగా త్యాగరాజ స్వామి కీర్తనలు సంగీత ప్రధానం అని అన్నారు. తెలుగు సాహిత్య సంపద వాగ్గేయ కారు లు కీర్తనలు అని చెప్పారు. రమా ప్రభ శాస్త్రీయ సంగీతం లో ఎందరికో శిక్షణ ఇచ్చి సంప్రదాయ సంగీత పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో మహతి వీణ విద్యాలయం వ్యవస్థాపకురాలు మైథిలి కిడాంబి పాల్గొన్నారు. సంగీత కార్యక్రమానికి మృదంగంపై దుర్గా కుమార్ వాద్యసహకారాన్ని అందించారు.

నంగీత విద్వాంసురాలు డాక్టర్ యర్రమిల్లి రమాప్రభను సత్కరించిన దృశ్యం

అంతరించిపోతున్న హరికథ కళారూపాలను బ్రతికించుకోవాలి

-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: నేటి కాలంలో టీవీలు ప్రసార మాధ్యమాలు రావడం వల్ల హరికథ వంటి కళలు అంతరించిపోతున్నాయని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి అన్నారు. శనివారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాలు' అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ అంతరించిపోతున్న కళారూపాలను తిరిగి పూర్వవైభవం తీసుకురావడానికి విశ్రాంత ఐఎఎస్ అధికారి కె.వి.రమణాచారి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హరికథాభాగవతారిణి మువ్వపాటి అరుణాదేవిచే 'నర్తనశాల' హరికథాగానం అద్భుతంగా సాగింది. హరికథా గాన కార్యక్రమానికి వయోలిన్‌పై ధూళిపాల శ్రీనివాసమూర్తి, మృదంగంఐపై రాయప్రోలు సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు. కార్యక్రమంలో శృంగేరి శంకరమఠం ధర్మాధికారి టి.కృష్ణారావు, నిర్వాహక సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం విశేషం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ఆదాయ పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని బిజెపి అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షులు పాశం సాయి కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. శనివారం డివిజన్‌లోని లలితానగర్ పార్టీ కార్యాలయలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ మూడోసారి ప్రధానిగా గెలిచిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధి పేద ప్రజల సంక్షేమానికి ఎంతగానో దోదపడుతుందని తెలిపారు. రెండు ఇళ్ల పైన ఉన్నా పేదలకు ట్యాక్స్ ఇవ్వడం అర్సనీయమన్నారు. దేశ రక్షణ రంగం వ్యవసాయం పారిశ్రామిక రంగాల అభివృద్ధికి బడ్జెట్లో తగిన ప్రాధాన్యతను కల్పించాలని ఆయన తెలిపారు

4న టిటిడి రథసప్తమి ఊరేగింపు

సైఫాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని టిటిడి బాలాజీ భవన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంకు సంబంధించి ఈ నెల 4వ తేదీన మంగళవారం నాడు రథసప్తమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని టిటిడి ఎఈఓ రమేష్ తెలిపారు. 4వ తేదీ ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని రథంపై పలు వీధుల్లో ఊరేగించడం జరుగుతుందన్నారు. ఉదయం ఐదున్నర గంటల నుంచి ఈ ఊరెగింపు ప్రారంభమై 8 గంటల వరకు పురవీధుల్లో కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఊరేగింపులో భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రమాదకరంగా మారిన విద్యుత్ సర్వీస్ వైర్లు

ఘాన్సీ బజార్ బల్దియా వార్డు కార్యాలయం రహదారిలో క్రిందికి వేలాడుతున్

లక్షడప్పులు, వెయ్యి గొంతుల సభను విజయంతం చేయాలి : కొంతం దీపిక

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో మాదిగలకు డప్పులు పంపిణీ చేస్తున్న కొంతం దీపిక

కంటోన్మెంట్,ఫిబ్రవరి 1ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టనున్న వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పిలుపునిచ్చారు. శనివారం మోండా డివిజన్ రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు, అభిమానులకు ఆమె తమ సొంత నిధులతో డప్పులను పంపిణీ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ఉపకులాలన్నీ సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా కన్వీనర్ చిన్న వీరయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రొట్టెల సునీల్ మాదిగ, విజయరావ్ మాదిగ, బాల్ నర్సింహ్మ,పరశరామ్, తాటికాయల జాను, పి.నర్సింహ్మ,కె.వెంకటయ్య, పంగ వెంకటేశ్, యాదయ్య, భాస్కర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : తలసాని

మెరుగైన వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు మెరుగైన వైద్యం కోసం సిఎం.ఆర్.ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో రాంగోపాల్ పేట్,బన్సీలాల్‌పేట్ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సిఎం.ఆర్.ఎఫ్.చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అత్తేల్లి అరుణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అత్తేల్లి శ్రీనివాస్ గౌడ్, గణేష్, జనార్ధన్, అభిషేక్,లడ్డూ, సాయిబాబా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ప్రక్రియ పరిశీలన

దరఖాస్తులను స్వీకరిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ ఆఫీస్‌లో ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతనంగా స్వకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుని ఆన్‌లైన్‌లో పేరు రానివారు శంషిగుడా వార్డ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలని తెలియచేసారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని, అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసుకుని, ఫోటో తీసుకుంటే సర్వే ప్రక్రియ ముగిసినట్లే అని, అట్టివారు మరల వార్డ్ ఆఫీస్‌కు వెళ్లే అవసరం లేదని అన్నారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని, ప్రజలందరూ సమన్వనం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, సి.ఓ ముస్తఫా, ఆపరేటర్ ప్రభావతి, బిల్ కలెక్టర్ కుమార్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, రాజుగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

భక్తరామదాసు నవరత్న కీర్తనలు గానం చేస్తున్న సంగీత అకాడమీ అధ్యాపకులు, విద్యార్థులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: భక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ట్యాంక్‌బండ్ పైనున్న భక్తరామదాసు విగ్రహం వద్ద హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలలో సరస్వతి సంగీత శిక్షణాలయం, సమ్మోహన సంగీత అకాడమీ అధ్యాపకులు మరియు విద్యార్థులు భక్తరామదాసు నవరత్న కీర్తనలను అత్యంత శ్రావ్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిపే వాగ్గేయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు కూడా భక్తరామదాసు జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ భక్తరామదాసు జయంతి ఉత్సవాలు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. సరస్వతీ సంగీత శిక్షణాలయ నిర్వాహకురాలు ప్రతిమ, సమ్మోహన సంగీత అకాడమీ నిర్వహకురాలు డాక్టర్ రమాప్రభ, శిష్యబృందం గోష్టీ గానం చేయగా, వాయిద్యకళాకారులు రాయప్రోలు సుధాకర్, వయోలిన్ ధూళిపాళ్ల శ్రీనివాస్ సంగీత సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అంతరంగిక కార్యదర్శి టి. భాస్కరశర్మ, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కే.రాందాస్, అతిథి మాస పత్రిక ఎడిటర్ మద్దాలి వెంకటేశ్వరరావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, భక్తరామదాసు వంశీకుడు కే.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేత...

బేగంబజార్,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:

ఉస్మానియా ఆసుపత్రి 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు ఉస్మానియా ఆసుపత్రి, డెంటల్ ఆసుపత్రి తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

సైబర్ మోసాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్‌పి ప్రసాద్ సూచన

సైఫాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: హవాలా, డిజిటల్ అరెస్టులు, మోసపూరిత వ్యాపార పెట్టుబడులు, వీడియో కాలింగ్ వంటి మోసాలు, ఇతర అన్‌లైన్ మోసాలతోసహా పలు సైబర్ మోసాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్‌పి కెవిఎం ప్రసాద్ సూచించారు. ఈ మేరకు వాసవి ఇంజనీరింగ్ కళాశాల (ఎ)లో సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహకారంతో 'ఆన్‌లైన్ బెదిరింపులు-భద్రతా చర్యలు' గురి ంచి జరిగిన సదస్సులో విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా ప్రసాద్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు ఎలా పనిచేస్తారు ?, అలాంటి డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన ఆచరణాత్మక ఉదాహరణలను వివరించారు. సైబర్ క్రైమ్‌లు, స్కామ్‌లను నిరోధించడానికి సరైన ఛానల్స్ ఉన్నాయని, బాధితులకు తగిన సహాయం, చట్టపరమైన మద్దతు లభిస్తుందని

ఇంజనీరింగ్ విద్యార్థులతో డిఎస్‌పి కెవిఎం ప్రసాద్, చిత్రంలో అన్నపూర్ణ తదితరులు

ఆయన తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించడానికి సహాయం కోసం కాల్ నెంబరు 1930ని ఉపయోగించవచ్చేనని ఆయన చెప్పారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి శిక్షణ ఇన్‌ఛార్జ్ జి.అన్నపూర్ణ మాట్లాడుతూ అన్‌లైన్ తప్పులు చేయరాదని సూచించారు. ఈ సదస్సులో వాసవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.వెంకటేశ్వర్ రావు, ప్రొఫెసర్ ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో మాస్టర్ షేక్ కలీమ్‌కు ఇంటర్‌నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారం

అవార్డు అందుకుంటున్న కలీమ్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కుంగ్ ఫూ కరాటే లయన్ మార్షియల్ ఆర్ట్స్ అకాడమి కేంద్రం బొల్లారంకు చెందిన మాస్టర్ షేక్ కలీమ్ ఇంటర్నేషనల్ మార్షియల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు వేడుకల్లో మాస్టర్ షేక్ కలీమ్ కరాటే స్ప్రెరింగ్‌లో ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రముఖ మాస్టర్ కేశవ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అనేక పథకాలు సాధించినందుకు అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని మాస్టర్ షేక్ కలీమ్ తెలిపారు.

వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేయాలి

అడ్డగుట్ట,ఫిబ్రవరి1ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ చేపడుతున్న వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు మాదిగ ఉపకులాలన్నీ పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ పాల్గొనాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రాత్రి అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు మాదిగలంతా సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట ఎమ్మార్పీఎస్ నేతలు వేణుగోపాల్ మాదిగ, దశరత్ మాదిగ, మల్లేశ్ మాదిగ, శివశంకర్, పొన్నాల రాజు, బండ నర్సింగ్, యాదగిరి, దశరత్, దేవయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ కోసం మీసేవలో దరఖాస్తుకు అవకాశం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ పొందడం కోసం ఈ నెల 1 నుంచి 5 వ తేదీ వరకు దరఖాస్తుకు మీ సేవా కేంద్రాల్లో అవకాశం ఉందని శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న దివ్యంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలని ఆయన సూచించారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్నవారికి వారు పరీక్ష చేసుకోవాల్సిన ఆసుపత్రి వివరాలతో స్లాట్ (తేదీ, సమయం) కేటాయిస్తారన్నారు. పించన్లు, ఇతరత్రా సదుపాయాలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కోసం సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని పద్మారావు గౌడ్ గారు సూచించారు.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు..

-ప్రజలు ఫార్ములాహౌజ్‌లో ఉండే కెసిఆర్‌నే కోరుకుంటున్నారు : ఆర్వీమహేందర్

గోషామహల్,జనవరి 1ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ నాయకులు గుర్తించు పెట్టుకోరి, కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో కూర్చుంటే రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోలేదని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,ఉద్యమ నేత ఆర్వీమహేందర్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్వీమహేందర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవిలో ఉండి స్థాయిని దిగజార్చుకునే వ్యాఖ్యాలు చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు.ముఖ్యమంత్రి కొనసాగిన కెసిఆర్ రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి పనులు నిలిపి పోలేదన్నారు.ప్రజలు మీకు ఎందుకుఅధికారం ఇచ్చారంటే కెసిఆర్‌ను మించి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంలో అధికారం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ అహంకారపు పాలన ఇలాగే సాగితే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేయకుంటే ప్రజలు కాలంలోఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పుతారన్నారు.కాంగ్రెస్ పార్టీ తన అధికార ఖాతా ద్వారా సోషల్ మీడియాలో నిర్వహించిన సర్వేలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ షాక్ ఇచ్చినట్లు చెప్పారు.ప్రజలు ఎలా పాలన కొరుకుంటున్నారంటే ప్రజాపాలన కంటే కెసిఆర్ ఫ్మార్‌హౌస్ పాలనే కావాలని 71శాతం ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు ఆర్వీ మహేందర్‌గుర్తు చేశారు.కెసిఆర ఫార్మ్‌హౌస్‌లో ఉన్న ఒక పథకం అగలేదు,అభివృద్ధి పనులు ఆగలేదన్నారు. ప్రజలకు ఎలాంటి నాయకుడు కావాలంటే కెసిఆర్ లాంటి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెప్పండి ప్రజా పాలన సక్రమంగా కొనసాగించాలన్నారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదన్నారు.

సంపులో తేలిన గుర్తు తెలియని మృతదేహం

నార్సింగి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :

గుర్తు తెలియని వ్యక్తి సంపులో శవమై తేలిన సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మణికొండ జైహింద్ కాలనీకి చెందిన వడ్డె కిషోర్ గత ఏడు నెలలుగా పుప్పాలగూడలోని స్పోర్ట్స్ ఎరెనాలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. 01.ఫిబ్రవరి 2025 ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో వాచ్‌మెన్ లక్ష్మణ్ వచ్చి మేనేజర్ కిషోర్‌కు స్విమ్మింగ్ పూల్‌కి సంబంధించిన సంపులో నుంచి రెండు రోజులుగా దుర్వాసన వస్తుందని చెప్పాడు. దీంతో శనివారం సంపును తెరిచి చూడగా అక్కడ కనిపించిన దృశ్యం చూసి అందరూ షాక్‌కు గురయ్యారు. ఆ సంపులో కుళ్లిపోయిన 35నుంచి 40.సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని పురుషుడి మృతదేహం కనిపించింది. నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిరాశాజనక బడ్జెట్

-సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: దేశ ప్రజలను, ప్రత్యేకంగా శ్రామిక వర్గాన్ని కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన 3 విడతల కరువు భత్యాన్ని చెల్లించాలన్న డిమాండ్ ఊసేలేదని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్, ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య తెలిపారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రైల్వేల అభివృద్ధి ప్రస్తావనే లేకుపోవడం శోచనీయమన్నారు. కోవిడ్ సమయంలో దాదాపు 3000 మంది రైల్వే కార్మికులు చనిపోయినా, వారికి కోవిడ్ వారియర్స్‌గా పరిగణించి 50 లక్షల పరిహారం చెల్లించాలన్న ఎన్ఎఫ్ఐఆర్ డిమాండ్‌పై నిర్ణయం తీసుకోవాలని. 8వ వేతన సంఘం ఏర్పాటు, దాని సిఫారసుల ఆలస్యం దరిమిలా వెంటనే మధ్యంతర భృతిని మంజూరు చేయలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్, ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య డిమాండ్ చెసింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రభాకర్ ఆడ్రూ, సంఘ్ నేతలు ఎం.భరణీభాను ప్రసాద్; రావుఫ్, రుద్రా రెడ్డిలు పాల్గొన్నారు.

అవసరమైన వారందరికి కల్యాణలక్ష్మి అందజేస్తున్నాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కల్యాణలక్ష్మీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: నిరుపేదలను వివాహాల ఖర్చులో ఆదుకోడానికి అవసరమైన ప్రతీ ఒక్కరికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ వార్డు 4లోని లక్ష్మీనగర్‌కు చెందిన లీలీవతికి కల్యాణలక్ష్మీ ద్వారా మంజూరైన నిధులకు సంబంధించిన పత్రాలను శనివారం అందజేశారు. వివాహం జరిపించడమంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని తెలిపారు. ప్రభుత్వం తరపున ఖర్చు భారం కాకుండా చూడడం కోసమే పథకాన్ని అందజేస్తున్నట్లు వివరించారు.

దేవాలయానికి హుండీ దానం

మోతీనగర్ శృంగేరి శారదా శంకర మఠం దేవాలయానికి హిండీ అందజేస్తున్న ఐఓబీ రీజనల్ మేనేజర్ మిశ్ర.

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :

తమ విధులను సక్రమంగా నిర్వహించుకుంటూ తమ వంతు సేవా కార్యక్రమాల్లో భాగంగా దేవాలయానికి దానం చేసేందుకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ)యాజమాన్యం ముందు కొచ్చారు. శనివారం మోతీనగర్‌లోని శృంగేరి శారదా శంకర మఠం దేవాలయంలో ఐఓబీ రీజనల్ మేనేజర్ మిశ్ర, సీనియర్ మేనేజర్ అభిషేక్‌లు హుండీని ఏర్పాటు చేయించి ప్రారంభించారు. భక్తులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు.

క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు "3న డ్రోన్‌షో "

హైదరబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:

కాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఫిబ్రవరి 3న నగరంలోని ఎల్బీగర్ రాకెట్ రెసిడెంట్స్ కాలనీలోని జీడీగోయెంకా పాఠశాలలో 200 డ్రోన్స్‌లతో ఒక భారీ డ్రోన్‌షోను ఏర్పాటు చేస్తున్నట్లు కామినేని వైద్యులు తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్లు జి.అవినాష్‌రెడ్డి, డా.ఎస్.జయంతి, డాక్టర్.పి వెంకట సింహ, డా.కిరణ్‌కుమార్ అన్నంరాజు, డాక్టర్ అనీక్యూ హసత్ తదితరులు హాజరై కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా ఈవినూత్న కార్యక్రమాన్ని నిర్వహిసునతన్నట్లు తెలిపారు. క్యాన్సర్‌ను త్వరగా గుర్తించడం, వెంటనే చికిత్స చేయించుకోవడం లాంటి అంశాల ప్రధాన్యం గురించి సాధారణ ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఈడ్రోన్‌షో ఏర్పాటు చేస్తున్నటులన తెలిపారు. ఫిబ్రవరి 3న రాత్రి సమయంలో 65 అడుగుల నుంచి 300 అడుగుల ఎత్తున ఈడ్రోన్లు వ్యాపించి ఉంటాయని ఎల్ఈడీ లైట్ల కాంతితో నింపేస్తాయని పేర్కొన్నారు.

జలమండలిలో 10 మంది ఉద్యోగులు పదవీ విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: జలమండలిలో 10 మంది ఉద్యోగులు పదవి విరమణ పొందారు. బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పిఅండ్ఏ సిజిఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జిఎం సరస్వతి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

-రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ విజ్ఞప్తి

ధర్నాచౌక్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

16నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేసి, ప్రైవేట్ కళావాలలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి యాద రామకృష్ణలు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీపీడిఎంఏ ఆధ్వర్యంలో మహా ర్యాలీ మరియు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించకపోవటం వల్ల కళాశాలలు నడపటం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బందికి జీతాలు చెల్లించలేక, భవనాలకు అద్దెలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, మా ఆవేదనను ప్రజా ప్రభుత్వంలోని నాయకులకు విన్నవించినా బకాయిలు చెల్లిస్తామని హామీ ఇస్తున్నారు కానీ చెల్లించటం లేదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, పది రోజులలోగా న్యాయం చేయాలని, లేనిపక్షం కఠిన నిర్ణయాలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని, పరీక్షలు కూడా నిర్వహించలేమని తెలియచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఫీజు బకాయిలు చెల్లించి, తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి మేనేజ్మంట్ సభ్యులు, అన్ని యూనివర్సిటీ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి (కేయూ), సీతారాంరెడ్డి (ఓయూ), నాగేందర్‌రెడ్డి (ఎంజీయూ) వెంకటేశ్వరరావు (ఎస్‌యూ), నారాయణగౌడ్ (పియూ), సంజీవరెడ్డి (టియూ), టీపీడిఎంఏ నాయకులు శ్రీధర్‌రావు, పరమేశ్వర్, శంకర్ మరియు జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న అసోసియేషన్ నాయకులు

మాదిగల డప్పుల మహా ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జగద్గిరిగుట్ట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7లో ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల ప్రదర్శనలో మాదిగలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ఎం జె ఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీం కోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్‌ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్, జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి. గణేష్, నా

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు : రామన్ సింగ్

అసిస్టెంట్ కమిషనర్ షాబుద్దిన్‌కు వినతి పత్రం అందజేస్తున్న రామన్ సింగ్ తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త: అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను జారీ చేయాలని భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అదనపు కార్యదర్శి రమణ్ సింగ్ పేర్కొన్నారు. మలక్ పేట లోని జిహెచ్ఎంసి కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ షాబుద్ధిన్ ను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదాబాద్ డివిజన్ లో అరులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేయడానికి మరల రీసర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుల కోసం నిర్వహించిన సర్వే డివిజన్ లోని కొద్ది ప్రాంతాలలో మాత్రమే జరిగిందని, డివిజన్ లో పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి పూర్తి స్థాయిలో రీ సర్వే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మలక్ పేట ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని బ్రిలియంట్ గ్రామ హై స్కూల్స్ విద్యా సంస్థల చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఇంగ్లీష్ క్లబ్ 2025 కార్యక్రమాన్ని దిల్ షుక్ నగర్ గ్రామర్ హైస్కూల్లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలు చదవడంతో పాటు ఆంగ్లభాషపై ప్రావీణ్యం సంపాదించుకోవాలని సూచించారు. తమ పాఠశాల విద్యార్థులకు అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంతో, ఆధునాతన పద్ధతిలో పాఠ్యాంశాలను బోధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, వేణి ,డైరెక్టర్ ప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌డిఎల్ కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం

వనస్థలిపురం. ఫిబ్రవరి.1.ప్రభాతవార్త

ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు డివిజన్ పరిధిలోని డిఆర్డిఎల్ కాలనీలో 10 లక్షల 50 వేల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంట సేపు వ్యాయామం చేయాలని అందులో భాగంగా జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే ముఖ్యంగా సంక్షేమ సంఘ భవనం నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోవడం తొందరలోనే నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాంప్రసాద్ రాజేంద్ర ప్రసాద్ కరుణాకర్ రెడ్డి గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి బ్రహ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మమతా మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

సమాజానికి తమ వంతు సేవలు అందిస్తాం : వినోద్ కుమార్

వంజరి వినోద్ కుమార్‌కు అవార్డును అందజేసి సన్మానిస్తున్న నిర్వాహకులు

మలక్ పేట ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెంట్రల్ ఫీల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు వంజరి వినోద్ కుమార్ పేర్కొన్నారు. పరాస్ పరిమళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు యువజన పురస్కార మహోత్సవం ఉత్సవాలు 2025 కార్యక్రమాలు,76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, స్పెషల్ అవార్డు మహోత్సవ కార్యక్రమాలను నగరంలోని త్యాగరాయ గాన సభలో నిర్వహించారు. మలక్ పేటకు చెందిన వంజరి వినోద్ కుమార్ సమాజానికి చేసిన సేవలను గుర్తించి నిర్వాహకులు ఆయనకు యూత్ ఐకాన్ అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వరనీది డాక్టర్ పరాసా పరిమళ, కో ఆర్గనైజర్ డాక్టర్ కొండలరావు, దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.

ఏఎంఎస్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలి : పోల్కం శ్రీనివాస్

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: ఎం ఎస్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఏఎంఎస్ టెండర్ విధానాన్ని రద్దుచేసి గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొనసాగిన పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. వెంటనే ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి జోక్యం చేసుకొని ఎం ఎస్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా ...తప్పిన ప్రమాదం

- ప్రమాదకరంగా మారిన బిటి రోడ్లు -ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

తుర్కయంజాల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ సరస్వతి నగర్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ, సుందరయ్య నగర్ కాలనీ, ఇంద్రమ్మకాలనీలకు హైవే రోడ్డు పక్కన ఉన్న బిటి రోడ్డు ధ్వంసమై ప్రమాదంగా మారింది. ఈ రోడ్డు ఎగువ దిగువ ఉండడం వలన ఆ రోడ్డు మీదుగా నాలుగు కాలనీలకు పాఠశాలలకు సంబంధించిన బస్సులు, ఆటోలు, బైకులు, లారీలు వస్తూపోతుంటాయి. ఈ మార్గంలో ఎన్నో సార్లు వాహనాలు అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయాన్ని స్థానికులు, వాహన దారులు స్థానిక ప్రజాప్రతినిధులకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కట్ట పైకి ఎక్కడానికి సైదు ఇచ్చే క్రమంలో అదుపు తప్పి లారీ క్రింద పడిపోయింది. ప్రమాదవశాత్తు అక్కడ ఉన్న కట్ట లోతులో పడిపోయి లారీ డ్రైవర్ ప్రాణాలే పోయే పరిస్థితి ఏర్పడుతుండే ప్రతిరోజు కాలనీవాసులు తుర్కయంజాల్ వెళ్లాలన్న హైదరాబాద్కు వెళ్లాలన్న కాలనీవాసులు కట్ట పైకి వెళ్లడానికి వేరే దారి లేదు కాలనీవాసులు ప్రతిరోజు భయపడిపోతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రాణాలు పోతేగాని అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించేలా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనియెడల వివిధ కాలనీవాసులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

వేసవిలో విద్యుత్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు : డీఈ సుబ్బారావు

మాట్లాడుతున్న డీఈ సుబ్బారావు వేదికపై ఏడీఈ దశరథ, ఏఈలు

నాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : రానున్న వేసవిలో విద్యుత్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హబ్సిగూడ డివిజనల్ డీఈ సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం నాచారం ఇండస్ట్రీస్ అసోసియేషన్ హాల్లో పారిశ్రామిక వేత్తలు, ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హబ్సిగూడ డివిజనల్ డీఈ సుబ్బారావు మాట్లాడుతూ రానున్న సమ్మర్‌ను దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలకు, ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫారాను చేసేందుకు ప్రణాళికా బద్ధంగా కోట్లాది రూపాయల వ్యయంలో అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. పారిశ్రామిక వేత్తలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళనకు చెందాల్సిన అవసరం లేదని హామినిచ్చారు. అనంతరం ఏడీఈ దశరత్ మాట్లాడుతూ హబ్సిగూడ సబ్ డివిజన్ పరిధిలోని హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ తధితర ప్రాంతాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకొని డిమాండ్‌కు అనుగుణంగా ఇంటర్ లింకింగ్ సిస్టాన్ని ఏర్పాటు చేశామని, ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లయితే ఒక ఫీడర్ పనిచేయకపోవడంతో మరో ఫీడర్‌నుంచి విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం ఏఈ నాగరాజు, హబ్సిగూడ ఏఈ గణేష్, మల్లాపూర్ ఏఈ.నాగరాజుతో పాటు నాచారం ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కె జైన్, కార్యదర్శి సురేందర్ రెడ్డి పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

పద్మశాలి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్‌లో జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సుద్దాల అశోక్‌తేజ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : పద్మశాలి కులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ కెకెఆర్ గార్డెన్‌లో జరిగిన పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితోపాటు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, సాయిజెన్ శేఖర్, ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పద్మశాలి కులస్థులకు ప్రత్యేకంగా కమ్యూనిటిహాల్ కోసం స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని, వైకుంఠదామం నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్థులకు గతంలో తాను ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఉప్పల్‌లో కూడా సామాజిక భవనం, వైకుంఠదామం ఏర్పాటు చేయాలని, స్థల సేకరణ కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. చట్ట సభలలో కూడా పద్మశాలిలు రాణించాలని సూచించారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాలి రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పద్మశాలి కులస్థులు సీట్లు కేటాయించాలని సూచించారు. సమన్వయ కర్తలుగా వ్యవహరించిన సామల నాగరాజు, పెండెం నాగార్జున, సామల కృష్ణ, సకినాల ప్రసాద్, ఎన్నం రాజేందర్, బెజగం శ్రీనివాస్, దేవసాని బాలచందర్, రాచకొండ శివకుమార్‌లను నిర్వహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన 24వ వార్షిక వసంత పంచమి ఉత్సవాలు

వసంత పంచమి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లోని శ్రీ విజయ వినాయక దేవాలయము లో శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి 24వ వార్షిక వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా ముందుగా కలశ స్థాపన, విఘ్నేశ్వర పూజ ,స్వస్తి పుణ్యాహ వాచనం, గోపూజ ,నవగ్రహ ,యోగిని ,క్షేత్రపాలక ,సర్వతోభద్ర మండప ఆరాధన, గణపతి ,నవగ్రహ, రుద్ర హోమములు మరియు శ్రీ మహా సరస్వతి అమ్మవారికి 108 లీటర్ల ఆవు పాలతో క్షీరాభిషేకం వివిధ ఫల రసాభిషేకము ,పల్లకి సేవ, శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి కార్యాలయం నుండి యాగ మండపం వరకు మేళ తాళాల మధ్య వేద పండితుల పేద స్వస్తి పూర్వకముగా కోలాటాల నృత్యాలతో మహా సరస్వతి పల్లకి సేవ నిర్వహించడం జరిగిందన్నారు .సాంస్కృతిక కార్యక్రమములో అంతర్భాగంగా ఆర్ .కే .ఎస్ కళానిలయం నాట్య గురువులు సుందరి రవిచంద్ర గారి శిష్య బృందం చే చేసిన భరతనాట్యం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వేద పండితులు ములుగు కుంభేశ్వరశర్మ ,కాశీ నివాసులు శ్రీ శివానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల రామనాథ శర్మ ,సంస్కృతాంధ్ర పండితులు శివశ్రీ నీలకంఠ శాస్త్రి ,ఎస్పీ కుమార్ గారు, సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, సీతారామారావు శ్రీ బాబురావు, తదితరులు పాల్గొన్నారు .ఆదివారము ప్రత్యేక పూజా కార్యక్రమాలు , సోమవారం ఉచితంగా బ్రాహ్మణ సామూహిక ఉపనయన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకులు శివశ్రీ నిర్మల సంధ్య అంబికానాత శర్మ అంబికా నాత శర్మ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిపై సోనియా అనుచిత వ్యాఖ్యలకు బిజెపి నిరసన

పార్టీ శ్రేణులతో కలిసి బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న శంకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరి, మల్లారెడ్డి తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దేశ ప్రజలకు వివరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కించపరిచే విధంగా సోనియా గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ సంజీవరెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి నడికుడ యాదగిరిలు అన్నారు. సోనియా గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్-1 అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, క్లస్టర్-2 అధ్యక్షుడు రామిడి వీరకర్ణారెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేషన్ హెడ్ క్వార్టర్ బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి సోనియా చిత్రపటాన్ని దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, నాయకులు ఏనుగు రాంరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాశ్‌రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, రామిడి శూరకర్ణారెడ్డి, వేణుగౌడ్, రేసు నర్సింహారెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, కుంటి భాస్కర్, దేశపాక జగన్, మహిళా నాయకురాళ్లు పద్మజ, బాలమణిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

పూజలకు హాజరైన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ: చిత్రంలో తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త దితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ ఆర్‌సిఐ రోడ్డులో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనే నిర్మాణంలో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మవారికి హోమాలు, అభిషేకాలు, మహిళలతో సామూహిక కుంకుమార్చనలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గందె సురేష్‌గుప్త, బిలకంటి కిరణ్‌గుప్త, వనపర్తి బద్రీనాథ్‌గుప్త, కొత్త రవిగుప్త తదితరులు హాజరై వాసవీ మాతకు పూజలు చేశారు. దేవస్థానం చైర్మన్ తేరెటిపల్లి శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు పచ్చిపులుసు శ్రీరామచంద్ర మూర్తి గుప్త, ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్‌గుప్త కోశాధికారా గందె వెంకటేశ్వర్లు గుప్త, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యం లో జరిగిన వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవ పూజల్లో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్‌గుప్త, బడంగ్‌పేట్, మీర్‌పేట్, నాదర్‌గుల్, జల్ పల్లి సంఘాల నాయకులు, ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నారు.

పనికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : పనికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో నివాసముండే సురేష్ అబిడ్స్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈనెల ఒకటవ తేదీన ఉద్యోగానికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య తెలిసిన, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీత్రివేణి పాఠశాలలో ఘనంగా వార్షిక కల్చరల్ ఫెస్ట్

విధ్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యఅతిథి బాలలత, కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: చంపాపేటలోని శ్రీ త్రివేణి పాఠశాలలో వార్షిక కల్చరల్ ఫెస్ట్‌ను ఫ్యూజన్ ఫీస్టా..2025 పేరిట ఘనంగా నిర్వహించారు. న్యూ హరిజన్ బ్లాక్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి సివిల్స్ మెంటార్ మాలవరపు బాలలత హాజరయ్యారు. తాము పాఠశాలలో నేర్చుకున్న పాఠ్యాంశాలు, యోగ, ఎఐపై అవగాహన, బతుకమ్మ, బుర్రకథ, ట్రైబల్ డాన్స్, సృష్టి రహస్యం తదితర అంశాలను డ్రామా, నృత్య రూపాలతో కళ్లకు కట్టినట్లుగా విధ్యార్థులు ప్రదర్శించారు. అనంతరంనప్రతిభను కనబర్చిన విధ్యార్థులకు పాఠశాల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి సివిల్స్ మెంటార్ మాలవరపు బాలలతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జిట్ట సురేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, విధ్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు పరిశీలన

మల్కాజిగిరి ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : అభివృద్ధి పనులను లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలోని వెంకటేశ్వర టెంపుల్ నుండి దర్గా వరకు 17 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసి రోడ్ పనులను స్థానిక కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ,మున్సిపల్ ఏఈ దివ్య జ్యోతితో కలిసి సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ జరుగుతున్న సిసి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత అధికారులకు కార్పొరేటర్ సూచించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేక ల రాము యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

కుంభాభిషేక మహోత్సవాలకు రూ.2 లక్షల వితరణ

చెక్కును అందజేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: శ్రీజ్ఞానసరస్వతి దేవాలయ పుష్కర కుంభాభిషేక మహోత్సవాలకు రూ.2లక్షల విరాళాన్ని అందజేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్‌కాలనీలోని శ్రీజ్ఞానసరస్వతి దేవాలయ సముదాయ పుష్కర కుంభాభిషేక మహోత్సవాలు జనవరి 31 వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఐదు రోజులు పాటు జరిగే అన్న ప్రసాద విత్తరణకు రూ.2 లక్షలు భూరివిరాళాన్ని ఆలయ కమిటీ సబ్యులకు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి శుక్రవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సబ్యులు మాట్లాడుతూ దేవాలయ సముదాయానికి భారీ విరాళాన్ని అందజేసినందుకు ఉపేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సబ్యులు వరప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య, సంజీవరెడ్డి, పాము యాదగిరి, మధుసూదన్, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, రాజు, రఘు, మోహన్ రెడ్డి, నగేష్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వివాహాలు అభినందనీయం:పవన్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ఉచిత వివాహాలు చేయడం అభినందనీయమని డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ నాగేశ్వర్‌నగర్ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో 217వ ఉచిత వివాహ కార్యక్రమానికి కార్పొరేటర్ పవన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని యువతీ యువకులను వారి కుటుంబ సబ్యుల సమ్మతితో పెళ్లి చేసుకోవాలనుకునే వారికి ఉచితంగా వివాహాలు జరిపిస్తున్న మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తను అభినందించారు. ఎంతో వ్యాయంతో కూడిన వివాహాలు ఉచితంగా జరిపిస్తున్న మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా యువసేనకు తాము అండగా నిలుస్తామన్నారు.

డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్

డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : ర